రైతు పండుగ చేసి.. వారిపైనే కేసులా..!

లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

జూబ్లీహిల్స్,డిసెంబర్ 17 : కాంగ్రెస్ పాలనలో అన్నదాతకు బేడీలు వేసిన అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్ డివిజన్ల కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్య విజయ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల చేతులకు బేడీలు వేసి.. వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి.. వారిని జైళ్ళలో నిర్బంధించి నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ అణిచివేత ధోరణిని మానుకోవాలని హెచ్చరించారు. రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యూసుఫ్‌గూడ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు.

రాజేంద్రనగర్‌లో...

రాజేంద్రనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రీతం రాజ్,నవీన్‌కుమార్,గిరిబాబు,నరేందర్, అశ్వ క్,శ్రీను, సారంగపాణి, శ్రీను, కమల్, అక్బర్, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో..:

అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

శివరాంపల్లిలో...

శివరాంపల్లిలో పిల్లర్ నంబర్ 258 వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌జామీర్‌ఉద్దిన్, అమీర్, ఖాజా, ఇబ్రహీం, దౌలత్, ఫిరోజ్, నాజీమ్,ఫైయాజ్,మోజ్,అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం రిబ్బన్ కట్టింగ్

మైలార్‌దేవ్‌పల్లి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్‌కట్టింగ్‌లు చేసుకుంటూ సంకలు ఎగరేసుకుంటూ సంబరపడుతుంది తప్ప ప్రజలకు చేసిందేమి లేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు. లగచర్ల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో విధంగా కేసులు పెట్టి హింసిస్తూ రైతులకు బేడీలు వేసి కోర్టుకు తీసుకెళ్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు వ్యతిరేకంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వాంబే కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, రాఘవేందర్‌యాదవ్, మైసిరెడ్డి ముదిరాజ్, సోమ సందీప్ గుప్తా, వెంకటేష్, నేత భాస్కర్, చంద్రశేఖర్, మహేందర్ ముదిరాజ్, రిషి, మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ నియంత పాలన కొనసాగిస్తుందని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేష్ అన్నారు. లగచర్ల రైతులకు సంఘీభావంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం నరేందర్, పుప్పాల లక్ష్మణ్ తదితరులున్నారు.

లగచర్ల రైతులను తక్షణమే విడుదల చేయాలి

శంషాబాద్ రూరల్: లగచర్ల రైతులను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, మోహన్‌రావు. రాజేందర్, రమేష్,గుంటి చరణ్,జంగారావు, మహేష్‌యాదవ్,కొమ్మగోపాల్, శ్రీకాంత్,రాజునాయక్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అరాచక పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారు

బంజారాహిల్స్: ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనను ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని, దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేటీఆర్ అరెస్ట్ అంటూ తప్పుడు లీకులు ఇస్తున్నారని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులకు బేడీలు వేసిన ఘటనపై నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ..తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో కాలయాపన చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ నేతలు రాంచందర్, విజయ్‌కుమార్, షేక్ అహ్మద్, జేజోల రాజు,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

> ■ బేషరతుగా విడుదల చేయాలి..
> ■ ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతులు
>
> –ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి



బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



యూసుఫ్‌గూడలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్లు

వాంబే కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మణికొండ: వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతన్నల చేతులకు బేడీలు వేసి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లల్లో నిర్బంధించినందుకు నిరసనగా గండిపేట మండల పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలో ఊరువాడల్లోని అంబేద్కర్ విగ్రహాలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసన వినతిపత్రాలను అందజేశారు. నల్ల బ్యాజ్జీలను ధరించి హాజరైన మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధన్‌రాజ్, నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, గుట్టమీది నరేందర్, కె.విఠల్, మల్లేష్‌లు మణికొండలోని అంబేద్కర్ విగ్రహానికి విన్నవించారు. వీరితో పాటు నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కటికె వినోద్, పడాల సురేష్, పి.దర్శన్, సీహెచ్.ఉదయ్, ప్రియదర్శిని, కె.వెంకటేష్‌యాదవ్, విఠల్‌రెడ్డి తదితర నేతృత్వంలో మంచిరేవుల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ నేతలు సుమన్, శ్రీకాంత్, బి.బాబు, యాలాల కిరణ్, దిలీప్, భానుచందర్, ఆరీఫ్‌ఖాన్, శ్రీధర్, సుమ, రఫీక్, శ్రీనివాస్, బాలాజీ, సంతోష్, నార్సింగి మున్సిపాలిటీకి చెందిన టి.వినోద్, ఎన్, సంతోష్, జి.కార్తీక్,గణేష్‌రెడ్డి, ఎం.నరేశ్ పాల్గొన్నారు.

వాంబే కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేష్

మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లగచర్ల రైతులకు అండగా నిరసన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నం పెట్టే రైతులపై కేసులా!

బండ్లగూడ: ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ అన్నదాతలపై కేసులు పెట్టి వారిని జైలు పాలు చేయడం ఎంతవరకు సమంజసమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు పేర్కొన్నారు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టడంతో పాటు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలో పెట్టారని వారిని వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి,రాముయాదవ్,పెంటయ్య యాదవ్, చందు, పెంటయ్య, మహే ష్,ఇస్మాయిల్, వినోద్, కీర్తి,స్వరూప్ రెడ్డి,జావిద్,శ్రీనివాస్, ఇమ్ము, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

– రావులకోళ్ల నాగరాజు

ఆ పేద కుటుంబాన్ని సినీ పెద్దలు పరామర్శించరా..!

సినీ దర్శకుడు వారణాసి సూర్య

సమావేశంలో మాట్లాడుతున్న వారణాసి సూర్య

ఖైరతాబాద్, డిసెంబర్ 17 : సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన బాధిత మహిళ కుటుంబాన్ని సినీ పెద్దలు పరామర్శిస్తే బాగుండేదని దర్శకుడు వారణాసి సూర్య అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సినీనటుడు అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యంలో సినీ పెద్దలు ఆయన ఇంటికి బారులు తీరారని, అయితే బాధిత కుటుంబంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ బాలుడిని కూడా పరామర్శించాలన్నారు. సినీ హీరో అయినా ప్రజా సేవకు అంకితమైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదర్శనీయులని, ఆయన ఆశయాల కోసం తాను పనిచేస్తానన్నారు.

ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆడిట్ కంట్రోల్ కార్యవర్గం ఎన్నిక

ఖైరతాబాద్, డిసెంబర్ 17 : ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్ష, కార్యదర్శులుగా జీసీఎస్ శర్మ, రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జీవీ వంశీకృష్ణ, కోశాధికారిగా సి. వెంకట్రామ్, మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా రజనీష్ దాసరి, ప్రోగ్రాం డైరెక్టర్‌గా సతీశ్, ప్రభుత్వ రిలేషన్స్ డైరెక్టర్‌గా పవన్ కుమార్, షీ లీడ్స్ టెక్ డైరెక్టర్‌గా వరలక్ష్మి, అకాడమిక్స్ డైరెక్టర్‌గా డాక్టర్ సౌజన్య ఎన్నికయ్యారు. అధ్యక్షుడు జీసీఎస్ శర్మ మాట్లాడుతూ ఐటీ సంబంధిత రంగాల రక్షణకు, సాంకేతిక ప్రమాదాలను నివారించేందుకు ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ పనిచేస్తుందన్నారు. ఈ అసోసియేషన్‌లో 1,200 మంది సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు.

రేపు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతి

హిమాయత్‌నగర్,డిసెంబర్17: స్వాతంత్ర్య సమరయోధుడు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 58వ వర్ధంతిని ఈ నెల 19న జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, ముదిరాజ్ నేతలు పాల్గొంటారని తెలిపారు.

వచ్చే జూన్‌లో టిమ్స్ ప్రారంభం

బీఆర్ఎస్ అధినేత, గత ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ హయాంలో నిర్మాణానికి నోచుకున్న ఎర్రగడ్డ టిమ్స్ దవాఖాన వచ్చే జూన్‌లో ప్రారంభం కానున్నది. రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం టిమ్స్ దవాఖాన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. స్లాబ్ పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి సీఎం రేవంత్ రెడ్డితో టిమ్స్ ను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని కోమటిరెడ్డి తెలిపారు. – వెంగళరావునగర్, డిసెంబర్ 17:

అగ్నిప్రమాదం... భారీగా ఆస్తినష్టం

సుమారు రెండు లక్షల వరకు నష్టం

దగ్ధమైన ఇళ్లు

ఖైరతాబాద్, డిసెంబర్ 17 : విద్యుదాఘాతంతో ఓ ఇళ్లు దగ్ధమైంది. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్ పూసబస్తీలో ఈ ఘటన చోటు చేసుకున్నది. బస్తీకి సి. అనామిక స్థానికంగా భర్తతో కలిసి చిరు వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ సోమవారం ఇంటికి తాళం వేసి వెళ్లగా, అర్ధరాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో మంటలు అంటుకున్నాయి. దట్టమైన పొగలు రావడంతో చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించగా, ఫైరింజన్‌ను రప్పించి మంటలను ఆర్పివేశారు. ఇంట్లోని వస్తు సామగ్రి అగ్నికి ఆహుతి కాగా, సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

పశుసంపద కోసం మరిన్ని పరిశోధనలు జరగాలి

వెటర్నరీ వీసీ సబ్యసాచిఘోష్

వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

వ్యవసాయ యూనివర్సిటీ ,డిసెంబర్ 17: దేశవ్యాప్తంగా పశు సంపదను కాపాడేందుకు, వాటిలో వచ్చే రోగాల కనుగుణంగా పశువైద్యంపై మరింత చర్చ జరగాలని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. సబ్యసాచి ఘోష్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రా. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో 39వ నేషనల్ కాంగ్రెస్ నేషనల్ సింపోజియం ఆఫ్ పారాసిటాలజీ అనే అంశంపై తొలిరోజు మంగళవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో పరాన్న జీవుల వలన కలిగే నష్టం, రైతు సోదరులు ఆర్థికంగా నష్టపోతారని, దీనిని నివారించడానికి శాస్త్రవేత్తలు, పశువైద్యులు సమష్టిగా కృషి చేసి రైతు సోదరులను పెంపుడు జంతువుల యాజమాన్యులను ఆదుకోవాలని సూచించారు.దేశంలో పశు పోషణకు తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో అత్యధికంగా వ్యవసాయంతో పాటు , రైతులు పశుపోషణ వల్ల కొంత లాభాలు పొందుతున్నారు.శాస్త్రవేత్తలు,అధికారులతో పాటు స్థానిక ప్రభుత్వం సహకరిస్తే మరింత ముందుకు సాధ్యమవుతుందని విశిష్ట అతిథిగా జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్ డీబీ) చీఫ్ బిజాయ కుమార్ బెహెర అన్నారు.పరిశోధనల ద్వారా పరాన్న జీవులు నివారణకు నూతనంగా ఆవిష్కృతమవుతున్న మందులను యాజమాన్య పద్ధతులను విశ్వవిద్యాలయ విస్తరణ విభాగం పశువైద్యులు , రైతులను చేరదీయాలని సూచించారు. అనంతరం ఐసీఏఆర్ -పూర్వ డీడీజీ కేఎంఎల్ పాథక్‌కు జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. వివిధ విభాగాలలో అపూర్వ ప్రతిభ కనబర్చిన అధ్యాపకులకు , విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఫ్యాకల్టీ డీన్, సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి డా. ఉదయ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ శరత్ చంద్ర , కళాశాల అసోసియేట్ డీన్ డా. మాధురి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వెటర్నరీ పార్సిటాలజీ అధ్యక్షులు డా శంకరణ్, కార్యదర్శి డా. అనిష్ యాదవ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. హరికృష్ణ, విస్తరణ సంచాలకులు డా. కిషన్ కుమార్ వెటర్నరీ నిపుణులు,డాక్టర్ల మధ్య సహకారాన్నిప్రోత్సహించేందుకు ఈసదస్సు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

22న సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ

సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సద్గురు మహాదేవ్ స్వామిజీ, వీర ధర్మజ స్వామి, శివకుమార్ తదితరులు.

ఖైరతాబాద్, డిసెంబర్ 17 : సనాతన బోర్డు సాధించడమే లక్ష్యంగా సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ, ధర్మ, కుల సంఘాల సంయుక్తాధ్వర్యంలో ఈ నెల 22న బీరంగూడగుట్టలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో 'సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభను ఉదయం 11:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు నిర్వహిస్తున్నట్లు మహాదేవ పీఠాధిపతి సద్గురు మహాదేవ్ స్వామిజీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభ కరపత్రాలను తెలంగాణ జంగమ సమాజం అధ్యక్షులు ఆర్. విశ్వేశ్వరయ్య, సంస్థ ప్రతినిధులు వీర ధర్మజ స్వామి, డాక్టర్ శివకుమార్ స్వామి, శశిధర్ ఆచార్య, శివస్వామి, సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహాసభకు 108 మంది పీఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు, స్వామిజీలు హాజరవుతున్నారని తెలిపారు.

గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

బంజారాహిల్స్,డిసెంబర్ 17: బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు బయట జీహెచ్ఎంసీ వాక్‌లో గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అస్సాం రాష్ట్రానికి చెందిన ముఫిజుల్ ఇస్లామ్ (32) అనే వ్యక్తి టోలీచౌకిలో నివాసం ఉంటూ వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. సోమవారం సాయంత్రం నానక్‌రామ్‌గూడ నుంచి ఫిలింనగర్‌కు బస్సులో వచ్చిన ఇస్లామ్ జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 92 వైపున కేబీఆర్ పార్కు గేట్ నెం-6 సమీపంలో జీహెచ్ఎంసీ వాక్‌వేలోకి ప్రవేశించాడు. నిర్మానుష్య ప్రాంతంలో కూర్చుని గంజాయి సేవిస్తుండగా గమనించిన పెట్రోలింగ్ పోలీసులు సతీష్‌చంద్ర, రమేష్‌లు అనుమానాస్పదంగా కనిపించిన ఇస్లామ్‌ను పట్టుకుని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెబుతుండడంతో బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు. అతడివద్ద సోదా చేయగా 10గ్రాముల గంజాయి లభ్యమైంది. ఈ మేరకు నిందితుడిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేశారు.

వ్యక్తి అదృశ్యం

భాస్కర్ (ఫైల్)

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 17 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మండలంలోని కవ్వగూడ గ్రామానికి చెందిన మెట్టు భాస్కర్ మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని తన బంధువుల ఇంటికి వెళ్తున్నట్లు చెప్పిన అతడు రాత్రి అయినా తన భర్త ఇంటికి చేరుకోకపోవడంతో అతడి భార్య వెంకటాపూర్ గ్రామానికి వెళ్లి చూడగా అతడు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులను వివరణ కోరగా అతడు హిమాయత్‌సాగర్ చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆందోళనకు గురైన బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నెల్లూర్‌లో జోస్ ఆలుక్కాస్ 60వ షోరూం ప్రారంభం

JOS ALUKKAS
A TRADITION OF FINE JEWELLERY

సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): జోస్ ఆలుక్కాస్ తమ 60వ ప్రతిష్టాత్మకమైన ఆభరణాల షోరూమ్‌ను నెల్లూర్‌లో ప్రారంభించారు. ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించగా, కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సినీ నటి పాయల్ రాజ్‌పుత్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రేష్టత విస్తరణల బ్రాండ్ ప్రయాణంలో మరొక గణనీయమైన మైలురాయికి చిహ్నమైన ఈ కార్యక్రమంలో జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆలుక్కాస్, పాల్ జె.ఆలుక్కాస్, జాన ఆలుక్కాస్ పాల్గొన్నారు. షోరూం ప్రారం భం సందర్భంగా పలు ప్రత్యేకమైన ఆఫర్లు ప్రకటించామన్నారు. రూ. 60 వేల విలువైన బంగారు ఆభరణాలు లేదా వజ్రాలు కొనుగోలు చేస్తే ఒక ప్రోత్సాహకమైన బంగారు నాణేన్ని అందిస్తున్నామని, ఇది డిసెంబర్ 18వరకు అమలులో ఉంటుందని వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినమ్ ఆభరణాలపై 7 శాతం డిస్కౌంట్లు వినియోగదారులు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. వెండి నగలపై తరుగు ఛార్జీలు ఉండవని, ప్రతి కొనుగోలుతో పాటు ప్రత్యేక బహుమతి కూడా లభిస్తోందన్నారు. వినియోగదారులు తమ పాత బంగారాన్ని సరికొత్త హెచ్‌యూఐడీ హాల్‌మార్క్ కల్గిన బంగారు ఆభరణాలతో మార్చుకోవచ్చన్నారు.



దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

దేవాలయంలో స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్రను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.

మలబార్ ఆధ్వర్యంలో ఆర్టిస్ట్రీ షో

MALABAR GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

సిటీబ్యూరో, డిసెంబర్ 17(నమస్తే తెలంగాణ) : ప్రముఖ జ్యూవెల్లరీ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఆధ్వర్యంలో ఆర్టిస్ట్రీ షోకు ఏర్పాటు చేస్తోంది. సోమాజిగూడలోని మలబార్ షోరూంలో డిసెంబర్ 22న ఏర్పాటు చేయనున్న షోలో ప్రత్యేక డిజైనరీ నగలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా హ్యాండ్ క్రాఫ్ట్ జ్యూవెల్లరీ సందర్శకుల కోసం అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా కొనుగోలుదారులకు వజ్రాలపై 25శాతం తగ్గింపు, 100శాతం ఎక్చేంజ్ విలువలతో మైనింగ్ డైమండ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ హెడ్ మహమ్మద్ షరీజ్, షోరూం హెడ్ రీజాయ్, అసిస్టెంట్ షోరూం హెడ్ జిజీష్ మాట్లాడుతూ... హైదరాబాద్ నగరవాసులకు ప్రత్యేక డిజైన్లు, అధిక నాణ్యత, మన్నికైన డైమండ్లను అందించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్17: రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,విద్యార్థులను సమీకరించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.గురుకుల విద్యా సంస్థలో చదివే విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందక తరుచూ అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు.విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్స్,స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్‌మాజీ రాష్ట్ర నేత బాల నర్సిం హ, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టలక్ష్మణ్,నేతలు ఇ